


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 260 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 17 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## ఏకమైన ఎమ్మెల్యేలు..మంత్రిపై ఫిర్యాదు

# సొంత పార్టీలోనే సీన్ రివర్స్

**అక్షరవిజేత తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖపై వ్యతిరేకత ప్రారంభమైందా..? మంత్రి వైఖరిని అధిష్టానం కూడా తప్పుబడుతోందా..? సొంత జిల్లా అయిన వరంగల్ జిల్లాలోనూ ఆమెకు ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయా..? అందుకే.. ఎమ్మెల్యేలంతా కలిసి ఆమెపై హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారా..? ముందు ముందు సురేఖకు గడ్డు పరిస్థితులు తప్పవా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి.

గత కొంత కాలంగా కొండా సురేఖ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం అయ్యారు. ఫైర్ బ్రాండ్‌గా పేరున్న ఆమె.. తన వ్యాఖ్యలతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలను హాట్‌గా మార్చేశారు. నోటి దరుసుతో చివరకు క్షమాపణలు చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. క్షమాపణలు చెప్పినప్పటికీ సమస్య సమసిపోగా.. చివరకు క్రిమినల్ కేసులను ఎదుర్కోవాల్సి వచ్చింది. కేటీఆర్, సినీనటుడు నాగార్జున ఆమెపై పరువునష్టం దావా సైతం వేశారు. తమకు జరిగిన డ్యామేజీపై కోర్టును ఆశ్రయించారు. ఇదే విషయాన్ని హైకమాండ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు.

కేటీఆర్‌పై, నాగార్జున ఫ్యామిలీపై సురేఖ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. చివరకు టాలీవుడ్ అంతా కూడా ఏకతాటిపైకి వచ్చి సురేఖ వ్యాఖ్యలను ఖండించారు. దాంతో ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక.. కేటీఆర్ విషయంలో మాత్రం ఆమె వెనక్కి తగ్గలేదు. కేటీఆర్‌పై తన వైఖరి అలానే ఉంటుందని స్పష్టం చేశారు. దాంతో ఆ మరుసటి రోజు కూడా కేటీఆర్‌పై ఆమె విమర్శలు గుప్పించారు. ఇక.. మరోసారి ఆమె వార్తల్లో నిలిచారు.

కట్ చేస్తే.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖ దంపతుల డామినేషన్ ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీకి ఫిర్యాదులు వెళ్లాయి. అంతేకాదు.. మొన్న దసరా పండుగ వేళ గీసుకొండలో నెలకొన్న వివాదం కూడా హైకమాండ్‌కు కోపం తెప్పించినట్లు సమాచారం. ఆమె పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం..ఎస్సై సీట్లో కూర్చుండి కమాండింగ్ చేయడాన్ని సీరియస్‌గా పరిగణించినట్లు తెలిసింది. దాంతో ఆమెపై పార్టీ పెద్దలు సీరియస్ అయ్యారని టాక్.

ఇదిలా ఉంటే.. మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఏఐసీసీ ఇన్చార్జి దీపాదాస్ మున్షీకి ఫిర్యాదు చేయడం ఇప్పుడు కలకలం రేపింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ కొండా వర్గీయులు ఇబ్బందులు పెడుతున్నారని వారు మున్షీకి వివరించారు. ఈ రోజు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు స్వయంగా ఎమ్మెల్యేలే ప్రకటించారు. దీంతో సురేఖ వ్యవహారం మరోసారి చర్చకు దారితీసింది. మరోవైపు.. కొండా సురేఖపై ధిక్కార స్వరం నుంచి తగ్గేది లేదంటూ వరంగల్ పరిధిలోనే ఎమ్మెల్యేలంతా రహస్య భేటీ నిర్వహించినట్లుగానూ తెలిసింది. ఆమెపై పార్టీ చర్యలు తీసుకునే వరకూ ఊరుకునేది లేదని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో పార్టీ హైకమాండ్ ఆమెపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.. కేటీఆర్ డిమాండ్



**అక్షరవిజేత హైదరాబాద్ :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రూ. 650 కోట్లు చెల్లిస్తే ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలపై ఆధారపడిన దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఫీజుల విడుదలకు ప్రభుత్వంపై కొట్లాడతామని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌కు కేటీఆర్ భరోసా ఇచ్చారు.

తెలంగాణ భవన్‌లో బుధవారం రోజు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ విజ్ఞాపన పత్రాన్ని అందజేసింది. ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలకు ప్రభుత్వం తక్షణమే రూ. 650 కోట్ల రూపాయలు చెల్లిస్తే తమ సమస్య చాలా వరకు తీరుతుందని వారు కేటీఆర్ దృష్టికి తమ సమస్యను తీసుకొచ్చారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం కారణంగా కాలేజ్ భవనాల అద్దె, స్టాఫ్‌కు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం రూ. 650 కోట్లు చెల్లిస్తే ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలపై ఆధారపడిన దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వారు కేటీఆర్‌కు చెప్పారు. వెంటనే బకాయిలు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.

దీనిపై స్పందించిన కేటీఆర్ ఖచ్చితంగా ప్రభుత్వం మెడలు వంచైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించేలా ఒత్తిడి తెస్తామని వారికి హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియాలో సమావేశంలోనూ కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. గత ప్రభుత్వాల బకాయిలంటూ దిక్కుమాలిన మాటలు చెప్పకుండా వెంటనే బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడకముందు అంతకు ముందున్న ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తాము చెల్లించామని కేటీఆర్ గుర్తు చేశారు. తప్పకుండా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలకు ఫీజు బకాయిలు చెల్లించే విషయంలో ప్రభుత్వాని నిలదీస్తామని తనను కలిసిన కాలేజీ యాజమాన్యాలకు హామీ ఇచ్చారు.

కేటీఆర్‌ను కలిసిన వారిలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రటరీ యాద రామకృష్ణ సహా అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## గ్రూప్-1 అభ్యర్థుల నిరసన.. మెయిన్స్ వాయిదా వేయాలని డిమాండ్



**అక్షరవిజేత హైదరాబాద్ :** గ్రూప్-1 అభ్యర్థులు మరోసారి నిరసనకు దిగారు. గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. గతంలో జరిగిన పిలిమ్స్ పరీక్షల్లో తప్పులు, జీవో 29 సవరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు నిరసన చేపట్టారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్లపై అభ్యర్థులు రావడంతో.. భారీగా పోలీసులను మోహరించారు. ఇప్పటి వరకు దాదాపు మంది అభ్యర్థులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు. గ్రూప్-1 మెయిన్ పరీక్షలకు ఇటీవల హైకోర్టు అనుమతి ఇచ్చింది. గ్రూప్-1 నోటిఫికేషన్లు సవాల్ చేస్తూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో ప్రిలిమ్స్‌పై దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా ఈ నెల 21 నుంచి జరుగనున్నాయి. ప్రిలిమ్స్‌లోని ఏడు ప్రశ్నలకు తుది 'కీ'లో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్స్ హైకోర్టును ఆశ్రయించింది. వాటికి మార్కులు కలిపి మళ్లీ కొత్త జాబితా ఇవ్వాలని పిటిషనర్లు కోర్టును కోరారు. ప్రిలిమ్స్‌కి, రిజర్వేషన్ల జీవో 33, తదితర అంశాలపై మొత్తంగా గ్రూప్-1పై హైకోర్టులో దాదాపు 15కిపైగా కేసులు నమోదయ్యాయి. వాటన్నింటిని కోర్టు కొట్టివేసింది. హైకోర్టు పిటిషన్లు కొట్టివేడయంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు హాజరవనున్నారు.

# జీవో 18 విడుదల పట్ల బీసీల హర్షం

### బిసి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నవీన్ గౌడ్




**అక్షర విజేత సిద్దిపేట** బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రం లో సమగ్ర కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత ఆరు నెలలుగా అనేక ఉద్యామాలు చేపట్టడం ఇంకొక వైపు రాష్ట్ర హైకోర్టు లో కేసు వేయడం జరిగిన తరువాత మన పోరాటానికి స్పందించి సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం అధికారికంగా జీవో నెంబర్ 18 జారీ చేసింది.జీవో 18 విడుదల చేస్తూ తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ, బీసీల పోరాట విజయంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పుష్పాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం యూవజన విభాగం అధ్యక్షుడు వల్లెపు పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు,యూవజన విభాగం ఉపాధ్యక్షులు భార్గవ్ గౌడ్, సంజు,చిన్నకోడూరు మండల్ ఉపాధ్యక్షులు ముత్తి మహేష్, నవీన్ పటేల్ తదితరులు పాలుగోన్నారు.

# నాయిని స్వామి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి




**అక్షర విజేత: జడ్చర్ల:** జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం మొదం పల్లి గ్రామానికి చెందిన లిబాలానగర్ మండల యూత్ వింగ్ నాయకులు,మొదం పల్లి మాజీ వార్డ్ సభ్యులు నాయిని స్వామి ఇటీవల ప్రమాదవసత్తు రోడ్డు ప్రమాదం లో మరణించడం జరిగింది మాజీ మంత్రి , జడ్చర్ల శాసన సభ్యులు డాక్టర్ చర్లకోలా లక్ష్మారెడ్డి పరామర్శించి నాయిని స్వామి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుంది అని భరోసా అందిస్తూ తన సొంతంగా 1,00,000/- రూపాయలు, బి ఆర్ఎస్ పార్టీ తరుపున 2,00,000/- ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మొదం పల్లి గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొని నాయిని స్వామి గారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం

తేది 11 10 2024 అనగా శుక్రవారం రోజున అందాద రాత్రి 9:30 గంటల ప్రాంతంలో బాల్ నగర్ మెయిన్ రోడ్డు నుంచి మొ దంపల్లి వెళ్లే రహదారిలో భారత్ పెట్రోల్ బంకు పక్కన గౌతాపూర్ నుంచి బాలనగర్ వస్తున్న టిప్పర్ బెండడితో కంకర తో ఉన్న లారీ నాయిని సామి తండ్రి వెంకటయ్య మోదంపల్లి వాస్తవ్యుడు వయస్సు 26 సంవత్సరాలు కులం ఎస్సీ మాల వృత్తి సీసీటీవీ టెక్నీషియన్ తన సొంత గ్రామమైన మొ దంపల్లికి బైక్ స్టార్ట్ చేసుకొని వెళ్దాం అనుకునే సమయంలో డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంతో తన టిప్పర్ తో బైక్కు ఢీ కొట్టించి అతి క్రూరంగా సామి అనే వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా చంపినాడు. అక్కడికక్కడే స్వామి అనే వ్యక్తి ఈ ప్రమాదంలో తన తలకాయ టిప్పర్ టైర్ల కింద పడి నుజ్జునుజు అయింది. క్షణాలలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈ విషయాన్ని మీకు కుటుంబ సభ్యుల గ్రామస్తుల ఫోన్ ద్వారా దసరా పండగ రోజు తెలియజేయడానికి ప్రయత్నించినారు సంఘటన జరిగిన మరుసటి రోజున దసరా పండుగ రోజు మేము స్థానిక బాలనగర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ప్రమాదం చేసిన వ్యక్తి గురించి వివరాలు అడగగా టిప్పర్ యజమాని, బండి నడిపించిన డ్రైవర్ లు మేము కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులము మాకు ఏమీ జరిగిన మా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చూసుకుంటారు అని పోలీసు బృందంతో మాకు తెలియజేసినారు.

నిర్లక్ష్యంగా అతివేగంతో టిప్పర్ నడిపించిన వ్యక్తి నిండు ప్రాణాలు పోవడానికి కారణమైనాడు.

ఈ విషయంపై మీరు స్పందించి ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి యొక్క కుటుంబానికి చట్టపరమైన చర్యలు తీసుకొని అతని కుటుంబానికి న్యాయం చేయగలరని ప్రార్థిస్తున్నాను.

ప్రమాదానికి కారణమైన సీసీ ఫుటేసి కుటుంబ సభ్యుల వద్ద ఉంది.

ఈ విషయంపై జాతీయ రహదారి 44 లో తమ సొంత గ్రామం వ్యక్తులుఅరగంటకు పైగా ధర్నా చేయడం జరిగింది.

అయినా ఏ అధికారి కూడా స్పందించ లేదు.

దయచేసి ఈ ప్రమాదాన్ని ఇందులో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి యొక్క కుటుంబానికి న్యాయం చేయగలరని కుటుంబసభ్యులు ప్రార్థిస్తున్నారు.

# జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్ పల్లి లో నిర్మాణం పూర్తైన కేంద్రీయవిద్యాలయం భవనంను, భవనం పరిసరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి భవన నిర్మాణం పూర్తైనందున విద్యాలయ భవనం చుట్టూ ప్లే గ్రౌండ్ ను సిద్ధం చేసి భవనం చుట్టూ మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్ది ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయంను తాత్కాలికంగా నిర్వహిస్తున్న ఎల్లంకి కాలేజీ నుండి వారం, పది రోజుల్లో నూతంగా నిర్మించిన ఈ సొంత భావనంలోకి తరలించాలని విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీమ్ మియా ఉన్నారు.

సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో గల సుడా లే-అవుట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సుడా ద్వారా ఏర్పాటు చేసిన వెంచర్ లో మొత్తం 111 ప్లాట్లలో ఇప్పటి వరకు అమ్ముడు పోయిన ప్లాట్ల వివరాలను తెలుసుకొని ఇంకా 98 ప్లాట్లు అమ్ముడు పోనందున ప్లాట్ల ధరను తగ్గించి మరోసారి ప్లాట్లను అమ్మడానికి పెట్టడంపై చర్యలు తీసుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్, సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీమ్ మియా, డిటిసీపీఓ వందనం, మున్సిపల్ ఎఇ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

జిల్లా కలెక్టర్ చిన్నకోడూరు మండలం రామాంచలో నిర్మించిన సుడా రిసార్ట్ ను, సుడా పార్క్ ను పరిశీలించి 10 ఎకరాల స్థలంలో ఏర్పాటుచేసిన పార్క్ ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చిన్నకోడూరు తహసీల్దార్ జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

మిట్టపల్లి గ్రామంలో అద్దెభవనంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, వారికి కల్పిస్తున్న సౌకర్యల గురించి తెలుసుకొని జిల్లా మహిళా సమాఖ్య భవనం సమీపంలో మహిళా గురుకుల డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం కోసం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో వెంటనే కళాశాల భవన నిర్మాణం చేపట్టాలని ఈడబ్ల్యూఐడిసి ఈఈ ని ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే కళాశాల భవనం నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో సమన్వయం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సునీత ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటన



**అక్షర విజేత సిద్దిపేట** బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయొద్దు. 31 వార్డులోని నాసార్ పుర లో చెత్త వాహనం సరైన సమయానికి రావడం లేదన్న ఫిర్యాదు మేరకు కమిషనర్ అశ్రిత్ కుమార్ నేరుగా సంబంధిత ప్రాంతానికి వెళ్లి వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్,జవాన్, చెత్త వాహనం డ్రైవర్ లని పిలిపించి తప్పనిసరిగా ప్రతిరోజు చెత్త వాహనం సమయానికి రావాలని ఆదేశించారు. సమయానికి చెత్త వాహనం రాకపోవడం వలన గృహనివాసతులు ఇంట్లో వెలువడినటువంటి చెత్తను బహిరంగ ప్రదేశంలో వేసే అవకాశం ఉంటుందని కావున తప్పనిసరిగా ప్రతి ఇంటింటి చెత్త సేకరణ జరగాలన్నారు.

అనంతరం ఇందిరమ్మ కాలనీలో పారిశుధ్య సమస్యలు నన్ను ఫిర్యాదు మేరకు కమిషనర్ వెళ్లి పరిశీలించడం జరిగింది. ఉరికి కాలువ నుండి దుర్వాసన వస్తుందని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఇళ్ల వద్ద ఉన్న మురికి కాలువలోని చెత్త ,సిల్ట్ తొలగించి మురికి కాలువల పైన ఉన్నటువంటి స్లాబ్ నిర్మాణం వలన మురికి కాలువలో నిలువైనటువంటి చెత్తను,సిల్ట్ ను తొలగించుటకు సమస్యగా ఉంటుంది కాబట్టి స్లాబ్ నిర్మాణాలు తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు.

ఇంట్లో ఉన్నటువంటి పేపర్లు ,కవర్లను బహిరంగ ప్రాంతాల్లో వేయడం వలన అది గాలికి మురికి కాలువలో పడి నీటి సరఫరా కు సమస్యను కలిగిస్తాయని కావున ఇళ్లలో వెలుపడేటువంటి చెత్తను బహిరంగ ప్రాంతాల్లో వేయకుండా ఉదయాన్నే వచ్చే మున్సిపల్ వారి చెత్త వాహనానికి అందజేయాలని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. అనంతరం కుశాల్ నగర్ లో ఇళ్ల మధ్యలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలు, చీదు తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు.

### ప్రభుత్వ పథకాల అమలులో

# పార్టీలకు అతీతంగా పని చేద్దాం

### -పండుగొల్ల సాయన్న విగ్రహ ఆవిష్కరణ ..ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** ప్రభుత్వ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా పని చేద్దాం ఖిల్లా ఘనపురం మండలం షాపూర్ గ్రామం అందరికీ ఆదర్శవంతంగా ఉండేలా ప్రభుత్వ పథకాల అమలు చేపడదామని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు షాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పండుగొల్ల సాయన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పండుగొల్ల సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

షాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం తో పాటు గ్రామం ప్రజలు ఎంతో ఐక్యతగా ఏర్పడి గ్రామంలో పండుగొల్ల సాయన్న లాంటి సాహస వీరుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు

షాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని మొట్టమొదటగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉండి వారిని గుర్తించాలని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు అనంతరం గ్రామస్తులు నాయకులు ఎమ్మెల్యే కి శాలువాలతో సన్మానం చేశారు కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి శరత్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచిన గణపవరం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు

**అక్షర విజేత గణపవరం** గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు, లిఫ్ట్ ప్రెసిడెంట్ పెడవల్లి రాము కార్యకర్తలు పెడవల్లి లక్ష్మయ్య ,పెడ వల్లి అశోక్, కెల్లంపల్లి పుల్లారావు , రాయపాటి పెద్ద రామయ్య కాట శ్రీను వడ్లమూడి శ్రీకాంత్
, అభిమానులు అందరి తరపున మన యువ నాయకుడు పత్తిపాటి శరత్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు



# పోలీస్ సిబ్బంది అందరూ వైద్య పరీక్షలు చేపించుకోవాలి

**-సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ**



**అక్షర విజేత నంగునూరు :-** నంగునూరుమండలం రాజగోపాలపేట ఆరోగ్య కేంద్రంలో సిద్దిపేట జిల్లా సిపి డాక్టర్ అనురాధ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ వార్షిక ఆరోగ్య పరీక్షలు మాట్లాడుతూ కరోనా సందర్భంలో కరోనా టీకాలు తీసుకున్నప్పుడు ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి కాబట్టి ప్రతి వాళ్లు ఆరోగ్య పరీక్షలుచేసుకోవాలని మాట్లాడం జరిగింది ఆరోగ్యంగా ఉంటేప్రజలను కాపాడుకోవడానికిమనంఉంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మల్లారెడ్డి గారు సిద్దిపేట జిల్లా ఏసిపి జిల్లా ఎసిపి సుభాష్ చంద్రబోస్ ఎస్ బి సి ఐ జిల్లా రూరల్ సిఐ శ్రీనివా(స్రాజగోపాలపేట ఎస్సై ఎండి యాసిడ్ డీఎంహెచ్ఓ డాక్టర్ కే ఆనంద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కే రేవతి గజ్వేల్ డీఎంహెచ్వో డాక్టర్ ఎం శ్రీనివాస్ డాక్టర్ సరిత రాజగోపాల్పేట ఎజిఓ డాక్టర్ జి స్వామి సూపర్వైజర్ డాక్టర్ అనురాధ తదితరులు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

# ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

**-మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి.**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలోని స్థానిక విద్యావనరుల కేంద్రం లో నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను వినియోగించు కోవాలని మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అన్నారు. బుధవారం స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను ఆయన సందర్శించారు. ఈరోజు మేదర మెట్ల, పిడిసిల్ల, ముల్కలపల్లి, మొగుళ్లపల్లి పిల్లలు పాల్గొని సేవలను వినియోగించుకోగా ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శారీరకవైకల్యం కలిగిన 18 సంవత్సరాలలోపు గల దివ్యాంగ పిల్లలకి ఫిజియోథెరపీ చికిత్స ప్రతి బుధవారం ఉచితంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ సేవలను మండలంలోని శారీరక వైకల్యం గల పిల్లలందరూ వినియోగించుకో వాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రమాదేవి, ఐఈఆర్పి లు సదయ్య,సురేందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, కంప్యూటర్ ఆపరేటర్ వేణు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండలంలో నూతనంగా విధుల్లో చేరిన 11 మంది ఉపాధ్యాయులు



**అక్షరవిజేత,పాపన్నపేట** డియస్సి 2024 లో ఇటీవల నియామకమైన 11 మంది ఉపాధ్యాయులు పావన్నపేట మండలంలో బుధవారం విధుల్లో చేరారు. ఈనెల 9 న హైద్రాబాద్ లో నియామక ఉత్తర్వులు పొందారు. మంగళవారం మెదక్ లో కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలు కెటాయించారు. బుధవారం మండల వనరుల కేంద్రంలో 11 మంది టీచర్ల రిపోర్టు చేశారు. మల్లంపేట ఉన్నత పాఠశాలకు ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు, ఆన్నారం కు ఒక్క స్కూల్ అసిస్టెంట్, ఆర్కెల ప్రాథమికోన్నత పాఠశాలకు లాంగ్వేజ్ పండిత్,పాపన్నపేట ఉర్దూ మీడియం సోమ్లాతండా, అమ్రియా తండా, కొత్త లింగాయపల్లి, మొదలకుంట, పొడిచన్పల్లి పాఠశాలలకు ఎస్జీటి టీచర్లు ఆలాట్ అయ్యారు. నూతనంగా అలాట్ ఐన ఉపాధ్యాయులకు ఎంఈఓ ప్రతాప్ రెడ్డి జాయినింగ్ ఉత్తర్వులను అందజేశారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన రేవంత్ సర్కార్



**అక్షర విజేత సిద్దిపేట** అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 80500 కోట్ల అప్పు.
రాష్ట్రంలో గత పది నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లకు తాళం వేసిన పట్టించుకొని రేవంత్ సర్కార్.
80.500 కోట్ల అప్పులు చేసిన ఇంకా అసంపూర్తి గానే సిద్దిపేట అభివృద్ధి పనులు.

ప్రశ్నించిన సిద్దిపేట బి ఆర్ ఎస్ యువత.విద్యార్థి విభాగం నాయకులు సామల్ల సాయిప్రేమ్.గుజ్జ రాజు.పడిగే ప్రశాంత్ ముదిరాజ్.జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ తో కలసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు.అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోగా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినటువంటి పరిస్థితి. రేవంత్ రెడ్డి కుర్చీ ఎక్కిన రోజు నుండి తెచ్చిన మొత్తం అప్పులు 80.500 కోట్లు ఈ డబ్బులన్నీ బడా కాంట్రాక్టర్ల కోసం అప్పుగా తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు అని ప్రశ్నించిన సిద్దిపేట బీఆర్ఎస్ యువజన విద్యార్థి విభాగం నాయకులు సామల్ల సాయి ప్రేమ్. పడిగే ప్రశాంత్ ముదిరాజ్ అదేవిధంగా ఈ అప్పులో సిద్దిపేట అభివృద్ధికి ఎన్ని నిధులు కేటాయించారని చెప్పాలని అన్నారు.

బి ఆర్ ఎస్ హాయంలో అప్పులు తీసుకొని ప్రాజెక్టులు కట్టాం ప్రతి పైసా తో మౌలిక సదుపాయాలు పెంచాం తీసుకున్న రుణంతో దశాబ్దాల కష్టాలు తీర్చాం కానీ ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెస్తున్న అప్పులకు అడ్రస్ ఎక్కడ కనీసం ఇప్పటివరకు రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తా ఉన్నారు. ఇప్పటివరకు వర్షాకాలం వంట పూర్తి కావస్తున్న మరి రైతు భరోసా వేయకుండా కొత్త ప్రాజెక్టులు కట్టకుండా నెల నెల పింఛన్లు వేయకుండా ఇన్ని వేల కోట్ల రూపాయలను ఎవరి జేబుల్లోకి పంపిస్తున్నారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

అంతేకాకుండా గతంలో రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేశారు.ఈ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల కుప్పగా మారుస్తున్నారని అన్నారు కానీ ఆనాడు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రంలో ముఖ్యంగా రైతన్నల కోసం రైతు బంధు కావచ్చు రైతు బీమా పథకం కావచ్చు ..
అనేక కార్యక్రమాలు చేపట్టారు ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి కళ్యాణ లక్ష్మి ఏదైతే లక్ష రూపాయలు ఉందో అదే వస్తుంది కానీ ఇప్పటివరకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన తులం బంగారం లక్ష రూపాయలు ఏ ఒక్క లబ్ధిదారునికి కూడా చేకూరలేదు.

అదేవిధంగా కేసీఆర్ మరి దళితులు అభ్యున్నతికి పాటుపడే విధంగా దళిత బంధు పథకాన్ని ఏర్పాటు చేశారు మరి అనేక మంది దళితుల జీవితాల్లో వెలుగు నింపినటువంటి కేసీఆర్ ఆ ఘనత కేసీఆర్ కి దక్కుతుంది కానీ రేవంత్ సర్కార్ ఆ పథకాన్ని అంబేద్కర్ అభయ జ్యోతి పథకంగా నామకరణం చేసి ఇప్పటివరకు ఏ ఒక్క దళిత కుటుంబానికి కూడా మరి ఈ అంబేద్కర్ పథకం అందలేదు. అంతేకాకుండా భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12,000 జీవనభృతిగా ఇస్తా అని హామీ ఇచ్చావు కదా ఇప్పటివరకు హామీలు నెరవేరలేదు.ఇవన్నీ చూస్తా ఉంటే ఈ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రాష్ట్ర సంపాద సృష్టికి కాకుండా సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరం అన్నారు .

రాష్ట్ర భవిష్యత్తుకు ఈ కాంగ్రెస్ రేవంత్ సర్కార్ పెను ప్రమాదం అని హెచ్చరించారు.చేయుత పథకం ద్వారా వృద్ధులకు ప్రతినెల 4000 ఇస్తా అన్న పెన్షన్ ఇప్పటివరకు పెంచలేదు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2000 పెన్షన్ మాత్రమే కొనసాగుతుంది అది కూడా అరవకొరవగా ఒక నెల ఇచ్చి ఒక నెల ఇవ్వకుండా కాలం వేల్లదీస్తున్నారు .ఇది కాకుండా అసలు నిజంగా 80,500 కోట్ల రూపాయల అప్పులో మా సిద్దిపేట అభివృద్ధికి ఎన్ని కోట్లు కేటాయించారు ఈ రేవంత్ రెడ్డి చెప్పాలని అన్నారు. ఈ కార్ర్యమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ యువజన విభాగం నాయకులు సాయి చరణ్ గౌడ్. జిల్లాల సంతోష్ గౌడ్. సామల్ల గణేష్. విద్యార్థి నాయకులు భానుచందర్. రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు బాధ్యత యుతంగా ప్రవర్తించాలి



**అక్షర విజేత సిద్దిపేట** రిసెప్షన్ సిబ్బందికి మరియు టెక్ టీమ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి. సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పట్టు సాధించాలి. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో ఏరోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలి. అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బుధవారం రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పట్టు సాధించాలని తెలిపారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో ఏరోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలని తెలిపారు. మిస్సింగ్ కేసులలో ఫోటోలు ఏ రోజుకు ఆ రోజు అప్లోడ్ చేయాలని సూచించారు. ఏరోజు కారోజు ఫైల్స్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు టెక్ టీమ్స్ సిబ్బంది చాలా కీలకమని తెలిపారు. బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు వస్తే రివార్డులు అవార్డులు తప్పకుండా వస్తాయని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ 1, పార్ట్ 2, రిమాండ్ డైరీ చార్జిషీట్ ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలని సూచించారు. వర్టికల్ వారిగా రివార్డులు అందజేస్తామని తెలిపారు.

ప్రతి పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఫిర్యాదుదారుల గౌరవానికి భంగం కలిగించోద్దు, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలి, ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్, మొదటగా కలిసేది మిమ్మల్ని మీ ప్రవర్తన మర్యాద బాగుండాలి, ఫిర్యాదుదారుల సాధక బాధకాలు విని న్యాయం జరిగేటట్లు చూడవలసిన బాధ్యత రిసెప్షనిస్టు తీసుకోవాలి, విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి, ఫిర్యాదుదారులు నేరుగా రిసెప్షనిస్టు దగ్గరికి వస్తారని మీరు ప్రవర్తించే తీరు చాలా ముఖ్యమని తెలిపారు. రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ప్రజల ఫిర్యాదుల పట్ల పోలీసులు బాద్యతాయుతముగా వ్యవహరించి, చట్ట పర%శీ%గా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని, రిసెప్షనిస్ట్ ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు, వెంటనే సి.సి.టి.యన్.యస్ ప్రాజెక్టు ద్వారా పిటిషన్ మేనేజ్మెంట్ లో ఆన్ లైన్ ఎంటర్ చేయలని పిటిషన్ మరియు ఎంక్వైయిరీ రిపోర్ట్ స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. బాధ్యతలు నిర్వహించడంలో నిజాయితీ పారదర్శకత జవాబుదారిగా ఉండాలన్నారు. రిసెప్షన్ వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో 5%ం% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. పోలీసు ఉద్యోగం అంటే అధికారం అని కాకుండా బాధ్యతని తెలుసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పేదవారికి మహిళలకు వృద్ధులకు వారి సమస్యలు మానవీయ కోణంలో విని వెంబడే పరిష్కరించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఐటీ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంకుశాపూర్ రైతులకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భరోసా

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ మండలం కోసినిలోని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాసంలో ఆయన్ను అంకుశాపూర్ పోడు రైతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వారి బాధను విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల్లో తమను అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. స్పందించిన ప్రవీణ్ కుమార్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చి, నేనున్నానంటూ భరోసా కల్పించారు.



# ఇందిరమ్మ కమిటీలపై గందరగోళం?!

**- బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్.**



**అక్షరవిజేత, కరీంనగర్ 16:** హుజురాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలపై గందరగోళం నెలకొందని బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ ఆరోపించారు హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీలపై తేదీ 11-10-2024 రోజున ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ గ్రామాలు మరియు మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ కమిటీలు చేయాలని జీవో ఎంఎస్ నెంబర్ 33 తేదీ 11-10-2024 రోజున జీవో జారీ చేశారన్నారు ఇందులో గ్రామపంచాయతీ లెవల్లో సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా పంచాయతీ సెక్రెటరీ కన్వీనర్ గా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు సంబంధించిన ఇద్దరు మహిళలను సభ్యులుగా మరియు గ్రామంలో అభివృద్ధి పై అవగాహన ఉన్న ముగ్గురు అందులో ఒకరు ఓపెన్ కేటగిరి నుండి మరొకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి తీసుకొని కమిటీ వేయాలని పేర్కొన్నారన్నారు

మున్సిపాలిటీలో వార్డ్ కౌన్సిలర్ చైర్మన్ గా వార్డ్ ఆఫీసర్ కన్వీనర్ గా ఇద్దరు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు మరియు వార్డ్ అభివృద్ధి కోరుకునే ముగ్గురు ఒకరు జనరల్ కేటగిరి నుండి ఒకరు బీసీ నుండి ఒకరిని ఎస్సీ నుండి ఎన్నుకోవాలని గ్రామ పంచాయతీలు అయితే గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులు అందరి సమక్షంలో ఏలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా ఎన్నుకోవాలనీ మున్సిపాలిటీలో అయితే మున్సిపల్ వార్డు సమావేశం ఏర్పాటు చేసి పైన తెలిపిన కమిటీని ఎన్నుకోవాలన్నారు. కానీ హుజురాబాద్ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా రాజకీయాలు నడుస్తున్నాయని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామానికి ఐదుగురు చొప్పున లిస్టు తీసుకుని కలెక్టర్ కి అందజేశారని అలాగే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ బాబు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి గ్రామానికి ఐదుగురు చొప్పున కాంగ్రెస్ కార్యకర్తలు సెలెక్ట్ చేసి కలెక్టర్ కి పంపారని కరుణాకర్ ఆరోపించారు అంటే కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు మాత్రమే కమిటీలలో ఉండాలని పేద ప్రజల ఇచ్చే ఇందిరమ్మ కమిటీలో పారదర్శకంగా నిర్వహించాల్సి ఉండగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా కమిటీలు వేసి కలెక్టర్ కు పంపించడంను భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందన్నారు కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు వేస్తే గ్రామాలలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అంది నిజమైన పేదలు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని భారతీయ జనతా పార్టీ పేర్కొంటుందని కానీ బిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలతో కమిటీలు వేస్తే గ్రామాలలో చిల్లర రాజకీయాలు మొదలవుతాయని కాబట్టి కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పారదర్శకంగా వార్డు సర్వసభ్య సమావేశం మరియు గ్రామ పంచాయతీలలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు లేకపోతే దీనిపై భారతీయ జనతా పార్టీ ఉద్యమం చేస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు

ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు రాముల కుమార్ బీజేపీ సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నర్ర శ్రీనివాసరెడ్డి మహిళా నాయకురాలు పి లక్ష్మి నారాయణరెడ్డి కొండల్ రెడ్డి ఉప్పు మహేష్ కొంకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో రజత పతకం సాధించిన రాపాక సంస్కృతి

**-విద్యార్థిని అభినందించిన హెచ్ఎం పేరం రవీంద్ర నాథ్**



**అక్షర విజేత, గోపాలపురం** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలలో రజిత పతకం సాధించిందని ప్రధానోపాధ్యాయుడు పేరం రవీందర్ నాథ్ తెలిపారు. దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రాపాక సంస్కృతి జమ్ము కాశ్మీర్లో గత నెల 30వ తారీఖు నుండి ఈనెల 4 తేదీ వరకు జరిగినటువంటి జాతీయస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొని రజిత పతకం సాధించింది. సంస్కృతికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్. తలారి సరస్వతి ప్రధాన కారకులు హెచ్ఎం రవీంద్ర తో పాటు తండ్రి రాపాక వెంకటరత్నం తల్లి లక్ష్మీకాంత తనను పూర్తిగా ప్రోత్సహిస్తున్నట్లు విద్యార్థిని రాపాక సంస్కృతి తెలియజేసింది గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు అభినందించారు

# జిల్లాలో ముగ్గురు మంత్రులతో సతమతమవుతున్న అధికారులు

**-ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు**



**అక్షర విజేత తిరుమలాయపాలెం** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని మార్పు పేరుతో కొత్తగా తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్నింట్లో మోసం చేయడంతో ప్రజలు చిదరించుకుంటున్నారని, సిఎం రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర క్యాబినెట్లో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ,జిల్లా అధ్యక్షుడు తాత మధు అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్నను బుదవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా తాత మధు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గణేష్ నిమజ్జనం వివాదంలో కావాలనే స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతోనే బిసి బిడ్డ,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషపోయిన వీరన్న పై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు.కేసు విషయంలో మాట్లాడాలని భాషబోయిన వీరన్నను పిలిచిన ఎస్సై కూచిపూడి జగదీశ్,సిఐ సంజీవ్,ఏసిపి తిరుపతి రెడ్డి మంత్రి పొంగులేటి ఆదేశాలతోనే అక్రమ కేసులు బనాయించి వీరన్నతో సహా యువ నాయకుడు అల్లి సురేష్ తో సహా కోర్టులో హాజరు పరచి రిమాండ్ కి తరలించారని విమర్శించారు.అధికార పక్షం ప్రతిపక్షం పై కేసులు పెట్టీ కక్ష్య సాధింపు తప్ప ఏమి సాధించలేరని,ప్రజలకి సుపరిపాలన అందించి మెప్పు పొందాలే గాని,తప్పుడు కేసులు,దిగజారుడు రాజకీయాలతో ప్రభుత్వ పతనం తప్పదన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఇంటి యజమానిగా ఒక్కరే ఉంటే బాగుంటుందని కానీ యాజమానుల ముగ్గురు అయ్యే సరికే అధికారులు సతమతమవుతున్నారని ఎద్దేవా చేశారు.జిల్లాల్లో పేరుకే ముగ్గురు మంత్రులు కానీ ఎక్కడ కూడా అభివృద్ధి జరగట్లేదని తెలిపారు.ఇప్పటికే గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ లేక ప్రజలు సీజనల్ వ్యాదుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ లింగాల కమల్ రాజ్,సొసైటి చైర్మన్ చావా వేణుగోపాల్ కృష్ణ,వైస్ చైర్మన్ చామకూరి రాజు, అడ్వకేట్ జేఏసీ నాయకుడు తిరుమల రావు,ఉప్పల వెంకట రమణ,డోకుపర్తి సుబ్బారావు,మాజీ సర్పంచులు కొండబాల వెంకన్న, మంచా నాయక్,భద్రు, దివ్వెల శ్రీనివాస్,లపంగి రాములు,పొట్ల జగదీశ్,గుగులోత్ బద్యా, పోలే పొంగు వెంకటేశ్వర్లు, పరికపల్లి శేఖర్,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయపాడాలి...!

**- ఫౌండర్: డాక్టర్ భూక్యా లాజరస్ లాల్ సింగ్**

**- బడావో బంజారా ఫ్రొజెర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ**



**అక్షర విజేత మరిపెడ:-** వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకోవడానికి మానవత్వంతో సేవ చేయాలని బాడావో బంజారాబడావా బంజార ఫోజేర్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ భూక్య లాజరస్ లాల్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని సీతారాం తండా ముంపు బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ ప్రాంతంతో గత 25 ఏళ్లగా సంబంధాలు ఉన్నాయని,పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి దగ్గర గతంలో యాక్సిడెంట్ జరిగిన సందర్భంలో నేను ఒకడిని ఉన్నాను అన్నారు.

అంతేగాక వరద ప్రమాదంలో తండ్రి బిడ్డ ఇద్దరు కొట్టకపోవడం నా హృదయం చలించిపోయిందన్నారు. ఆలస్యమైన సరే ఈ ప్రాంత ప్రజలను కలుసుకొని వారికి ఎంతో కొంత సహాయపడాలని ఉద్దేశంతో ఈరోజు సీతారాం తండ రావడం జరిగిందన్నారు. సర్వసం కోల్పోయి ఇబ్బందులు పడ్డ వారిని ప్రభుత్వాలు సాయం చేస్తున్న వారి ముఖంలో ఆనందంలేకుండా పోయిందన్నారు. వరద తాకిడికి భయపడిన వారు ఇంకా భయం గుప్పెట్ల నుండి నుండిబయటపడలేకపోతున్నారని తెలిపారు. అందరూ ధైర్యంతో ఉండాలని అన్నిటినీ ఎదుర్కొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తండ ధర్మారం మాజీ సర్పంచ్ గుగులోత్ లక్ష్మీ లక్పతి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా లచ్చన్న ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్, ప్రేమ్ సాగర్ సింగ్,మేనేజర్ సోలోమోన్,సంస్థ ప్రతినిధులు రామాచారి, భూఖ్యమన్సూర్ నాయక్, బాలరాజు, సందీప్, సుధాకర్, శంకర్, కిరణ్, సంగీత, రాజ్ కుమార్, శ్రీనివాస్, ఉపేందర్, తండ డవాసులు ఉన్నారు.

# మిస్డ్ కాల్ చేయండి - ఓటు నమోదు పొందండి

**- పట్టభద్రుల సౌకర్యార్థం మొబైల్ నంబర్ 9240021444**

**- మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.**




**ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు నిధుల విడుదలకు సహకరిస్తా..**

**అక్షరవిజేత, కరీంనగర్ :** పట్టభద్రుల ఓటరు నమోదు సులభతరం చేసేందుకు మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఒక మొబైల్ నెంబర్ ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం కరీంనగర్ అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో పట్టబద్రుల ఓటు నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు 50 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని వెల్లడించారు తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు ఓటరు నమోదుకుఒక కలర్ ఫోటో తో పాటు ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు గతంలో 1లక్ష 97 వేల పట్టబద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు కాబడ్డారని ఇప్పుడు 4లక్షల సభ్యత్వ నమోదు టార్గెట్ గా పనిచేస్తున్నామని వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాల ఫీజు రియంబర్స్ మెంటు నిధులు విడుదల గాక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు గత నెల రోజులుగా ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల వ్యాప్తంగా ఓటర్ నమోదు అవగాహన కోసం పర్యటించానని చాలామంది ఉద్యోగులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వారి సమస్యలను పరిష్కరించేందుకు శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకనవుతానని అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఏ ల మంజూరు కి కృషి చేస్తానని అన్నారు పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత కోసం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నట్టు వెల్లడించారు ఈ యాప్ ద్వారా నిరుద్యోగులకు 6 నెలలు ఉచిత శిక్షణ ఇస్తామని వెల్లడించారు తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉమ్మడి నాలుగు జిల్లాలలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు తాను ఎమ్మెల్సీగా ఏ పార్టీ నుండి పోటీ చేస్తారు అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ప్రస్తుతం తాను సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టినట్టు పేర్కొన్నారు ఓ ప్రధాన పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు పార్టీ టికెట్ రానట్లయితే స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు కూడా సిద్ధమైనట్టు వెల్లడించారు.

# పద్మశాలిలలో రాజకీయ చైతన్యం రావాలి

**- రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి.**

**- స్వర్గీయ మచ్చ ప్రభాకర్ సేవలు మరువలేనివి.**

**- తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి.**



**అక్షరవిజేత, కరీంనగర్ :** పద్మశాలిలలో రాజకీయ చైతన్యం రావాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు సత్తా చాటాల్సిన అవసరం ఉందని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అన్నారు తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కరీంనగర్లోని పద్మశాలి సంక్షేమ ట్రస్టు భవనంలో బుధవారం నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి తెలంగాణ సాధించుకుందామని అలాగే పద్మశాలీలు సైతం చట్టసభల్లో గుర్తింపు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు 20 ఏళ్ల క్రితం రాజకీయంగా పద్మశాలీలు ఎంతో ముందుండేవారిని నేడు అవకాశాలను చేజార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్వర్గీయ తెలంగాణ ప్రాంత రాష్ట్ర మాజీ అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు తెలంగాణ పద్మశాలి సంఘానికి ఆణిముత్యం లాంటి వాడని అన్నారు సంఘం కోసం విశేషంగా కృషి చేసేవాడని కొనియాడారు వారి స్ఫూర్తి ఆశయాల కోసం తెలంగాణ పద్మశాలి సంఘం ముందుకు వెళు తుందని అన్నారు వారి ఆశయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం అభినందనీయం పేర్కొన్నారు సంఘం ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు స్వర్గీయ మచ్చ ప్రభాకర్ రావు పద్మశాలి శంఖారావం పేరుతో హైదరాబాద్ లో పద్మశాలీల ఐక్యత కోసం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సంఘం అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశాడని కొనియాడారు తన ఉద్యోగ విరమణ అనంతరం 20 గంటల స్థలాన్ని మార్కండేయ దేవాలయానికి కేటాయించడం గొప్ప విషయం అన్నారు ప్రభాకర్ రావు వర్ధంతి డిసెంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అతని జీవిత చరిత్రను పుస్తక రూపంలో విడుదల చేయనట్లు తెలిపారు తెలంగాణ పద్మశాలి సంఘం ప్రాథమిక సభ్యత్వం 10 రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు గడువు పూర్తయిన జిల్లాలలో పద్మశాలి జిల్లా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు 33 జిల్లాల్లో పద్మశాలీలు రాజకీయంగా బరిలో ఉండాలని అందుకు తెలంగాణ పద్మశాలి సంఘం అండగా ఉంటుందని అన్నారు వచ్చే తెలంగాణ ప్రభుత్వం మార్చిలో తెలంగాణ పద్మశాలి సంఘం అనుబంధంతో అఖిలభారత పద్మశాలి సంఘం పదివేల మందితో భారీ మహాసభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 20 సంవత్సరాలుగా పద్మశాలీలు రాజకీయంగా రాణించడం లేదన్నారు మహబూబ్ నగర్ లో స్వర్గీయ మచ్చ ప్రభాకర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం లక్ష రూపాయలు విరాళంగా అందజేస్తారని ప్రకటించడం రాష్ట్ర సంఘానికి గర్వకారణం అన్నారు అనంతరం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు ఆర్థిక నివేదికను పలు అంశాలను కార్యవర్గంలో చదివి వినిపించారు అంతకు ముందు స్వర్గీయ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు

ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్ రాష్ట్ర కార్యదర్శి వొళ్లాల కృష్ణహరి రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షుడు బోల్ల శివకుమార్ జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు అవ్వారి భాస్కర్ రాజకీయ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ రాష్ట్ర కోశాధికారి బొమ్మ రఘురాం మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు వివిధ అనుబంధ విభాగం అధ్యక్షులు స్వర్గం మల్లేశం పోలు సత్యనారాయణ దూడం శ్రీనివాస్ గుడిమల్ల శ్రీకాంత్ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ లెక్కల వేణుగోపాల్ మాజీ జెడ్పిటిసి ఇప్పలపల్లి సాంబయ్య మాజీ ఎంపీపీ ఆరకాల వీరేశలింగం గడ్డం వెంకటేశం జిల్లా నాయకులు దికొండ లక్ష్మీనారాయణ ఓడ్నాల రవీందర్ జక్కని ప్రభాకర్ స్వర్గం నరసయ్య వేముల చంద్రశేఖర్ ఎల్ల మహేష్ నర్సప్ప వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు జరుపుల విజయ్ నాయక్



**అక్షర విజేత మరిపెడ:-** ఆహ్లాదంగా... ఆనందంగా... ఉత్కారంగా ముగిసిన ఉమ్మడి వీరారం పంచాయతీ క్రికెట్ కబ్బడి టోర్నమెంట్ ఉమ్మడి వీరారం గ్రామపంచాయతీలో గత మూడు రోజులపాటు కోలాహలంగా ఎంతో ఉత్సాహంగా సాగిన ఉమ్మడి వీరారం క్రికెట్ లీగ్ అందరి సహకారంతో మంగళవారం రోజు ముగిసింది విజయదశమిని పురస్కరించుకొని దాతల సహకారంతో యువకుల కేరింతలతో గ్రామాల్లోని చిన్న పెద్ద అంతా కలిసి సంయుక్తంగా ఈ టోర్నని విజయవంతం చేశారు. గెలుపు పొందిన క్రీడాకారులకు బహుమతులు పొందగా ఓడిన జట్లు క్రీడా స్ఫూర్తిని చాటాయి. పండగ అంటేనే గ్రామాల్లో ఎంతో సందడిగా ఉంటుంది ప్రతి ఇంట్లో దూర ప్రాంతాల నుండి వచ్చిన కూతుర్లు, కొడుకులు అంతా కలిసి ఒకటిగా చేరి సరదాగా పండుగ జరుపుకుంటారు. అలాంటి తరుణంలో ఒక పిలుపు మేరకే క్రికెట్ నిర్వహిస్తున్నామని చెప్పంగానే వచ్చిన గ్రామ ప్రజలు,యువకులు అంతా హాజరై టోర్నీలో భాగస్వామ్యం అయినందుకు సంతోషించాము. ప్రతి ఏటా ఈ క్రీడా స్ఫూర్తి గ్రామ యువత ఐక్యత తీసుకోని అదేవిధంగా కొనసాగాలని ఇంతటి టోర్నీ విజయానికి యువకులందరికి స్పాన్సర్ గా నిలిచిన జరుపుల విజయ్ నాయక్, అజ్మీర భవసింగ్, బానోతు సురేష్, గుగులోతూ సోమ వారికిప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా టోర్నీ అనగానే యువతలో స్పోర్ట్స్ స్పిరిట్ నింపేందుకు నగదు బహుమతులు స్పాన్సర్ చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఆటపాటలు అనగానే గెలుపు ఓటములు సహజం కానీ ప్రతి ఒక్క యువకులు ఉత్సాహంతో ఆట కొనసాగించి ముగించిన ఉమ్మడి వీరారం గ్రామపంచాయతీ యువకులకు మా ప్రత్యేక ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బానోత్ మహేష్, భూక్య మంగిలాల్ గూగులోతూ నరసింహ, బాణోత్ ప్రసాద్ ,గూగులోత్ కళ్యాణ్,చరణ్, మదు, నవీన్,ఉదయ్,సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వెలిసిన నూతన ఉపాధ్యాయులు

**- వెంకటాపురం మండలంలో ఏజెన్సీ ఆణిముత్యాలు**



**అక్షర విజేత వెంకటాపురం. (నూగురు )** డిఎస్సీ 20 24 ద్వారా రాష్ట్రంలో పదివేల పదివేల ఆరు ఉపాధ్యాయ పోస్టులకు గత నాలుగు రోజుల క్రితం సీఎం గారి చేతుల మీదుగా ఉద్యోగ పత్రాలను పొందగా ,నిన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి కౌన్సిలింగ్ నందు వెంకటాపురం మండలంనకు కేటాయించిన ఉపాధ్యాయులకౌన్సిలింగ్ నందు వెంకటాపురం మండలం లకు మొత్తం 40 మంది ఉపాధ్యాయులకు గాను ఎస్‌జిటి లో 26 మంది స్కూల్ అసిస్టెంట్ నందు 10మంది లాంగ్వేజ్ పండిట్ నందు ముగ్గురు మొత్తం 40 మంది ఉపాధ్యాయులు వెంకటాపురం మండలానికి కేటాయించగా అందరూ ఉపాధ్యాయులు నేడు 39 మంది పాఠశాల విధుల్లో చేరినట్లుగా మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ గారు తెలియజేసినారు. వెంకటాపురం మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులను వారికి నియామక పత్రాలు ఇప్పించుటలో సహకరిస్తూ వారిని వారి సంఘ ంలో చేర్పించుకొనుట జరిగినది.

# సెపక్ తక్ర జిల్లాస్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక



**అక్షర విజేత, గోపాలపురం** గోపాలపురం నియోజకవర్గంలో రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా స్థాయి, బాలుర, బాలికల బయట ఎగిరి సెపక్ తక్రా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. బాలుర విభాగంలో ఎం గణపతి, సిహెచ్ సతీష్, కే పవన్, టీ వంశీ, పి సారధి, పి సాయి, ఎంపికయ్యారు, బాలికల విభాగంలో జి రోహిత, పి. దుర్గామాధురి శ్రీ, ఎం మహాలక్ష్మి, ఎస్కే మనీషా బేగం, ఎం లాస్య, కే మానస పోటీలకు ఎంపికయ్యారు, ఈనెల 22, 23 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా తరఫున పాల్గొంటారు. ఇరుజట్లకు చిన్నయ్య గూడెం పి ఈ టి, ఏలూరు శ్రీనివాస్. కోచ్. గా వ్యవహరిస్తారు. ఈ ఎంపిక పోటీల్లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు పేరం రవీంద్ర నాథ్, పిడి తలారి సరస్వతి తదితర జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులు విధులకు హాజరు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాలలో ఉపాధ్యాయులుగా అర్హత సాధించి డిఎస్సి 2024 ఈనెల 15 ఎర్రుపాలెం మండలంలో కౌన్సిలింగ్ నిర్వహించగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 35 మంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల 33 మంది ఎర్రుపాలెం మండలాన్ని ఎంచుకున్నారు.ప్రాథమిక పాఠశాలఉపాధ్యాయులు 35 మంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు 28 మంది 16వ తేదీన విధులకు హాజరైనట్లు ఎంఈఓ తెలియజేశారు.బుధవారం మండల వనరుల కేంద్రంలో నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను ఎంఈఓ బి మురళీమోహన్రావు అందజేశారు. కొత్తగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారి పలు సూచనలు సలహాలు,పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సంఖ్యను గణనయంగా పెంచే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో బదిలీలు కోరుకొని ఆగిపోయిన ఉపాధ్యాయులు రిలివర్ లేకుండా ఆగిపోయిన ఉపాధ్యాయులు నేడు రిలీవ్ చేయడం జరిగింది అన్నారు. మండల వనరుల కేంద్రంలో సిఆర్పి గా పని చేసిన గవరాజు నాగరాజు ఆయన సతీమణి ఈదర స్రవంతి ఎర్రుపాలెం జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులుగా విధుల్లో చేరినందుకు వారిని ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. నూతనంగా విధుల్లో చేరిన ప్రతి ఒక్క ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించి తగిన సమయపాలన పాటించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో ఘోర రోడ్డు ప్రమాదం అక్కడికక్కడ ఏడుగురు మృతి.!!





**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డ్రైవర్ మినహా కారు లోని ప్రయాణికులంతా ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన డ్రైవర్ నంసింగ్ 42 ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారు శివంపేట మండలంలోని భీమ్లా తండా శాంతి 38 అమ్ము 12, సీతారాం తండా అనిత 35 హిందూ 15 శ్రావణి 12, తాళ్లపల్లి తండా శివారం 56 దుర్గి 45 మృతి చెందారు. సంఘటన స్థలానికి తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి శివంపేట ఎస్సై మైపాల్ రెడ్డి, సిఐ రామకృష్ణ, శివంపేట మండల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన వారిని పోస్టు కు తరలించారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు మనోధైర్యం తెలిపిన సంఘ సేవకులు!

**-తాజా మాజీ జెడ్పీటీసి పబ్బా మహేష్ గుప్తా!!**



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి చక్కర ఫ్యాక్టరీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం స్థానికులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికితీసుకువెళ్లారు. తక్షణమే తండాలలోకి బయలు దేరి మృతి చెందిన కుటుంబాలను శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి మృతి చెందిన కుటుంబాలకు మనోధైర్యం తెలిపారు. అనంతరం మాజీజడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ మృతిచెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గేడి జ్యోతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన పిఎసిఎస్ చేర్మన్!

**-చింతల వెంకట్ రామ్ రెడ్డి!!**



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన గేడి జ్యోతి 4రోజుల క్రితం పాముకాటు వేయడంతో మరణించడం జరిగింది .ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట్ మండల పిఎసిఎ స్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి అక్షరాల 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం, గొల్ల నాగేందర్, గజేంద్రుల నర్సింలు, దుర్గం ఆంజనేయులు, కంచన్ పల్లి నర్సింలు, శివశంకర్, గొల్ల గణేష్, యాదగిరి, సిద్ది రాములు, కుల్ల పెంటయ్య మరియు దంతాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజం

**-సమాజ సేవ చేయడమే ప్రతి ఉద్యోగి లక్ష్యం**

**-ట్రాన్స్ కో విద్యుత్ ఏఈ అడ్డగట్ల ప్రమోద్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజమని, ప్రజల మనసులో పేరు ప్రఖ్యాతులుగాంచిన విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ పైసా హరీష్ ను స్థానిక ఉద్యోగులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ట్రాన్స్ కో ఏఈ అడ్డగట్ల ప్రమోద్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉద్యోగ వృత్తిలో బదిలీలు సహజమని, సమాజ సేవ చేయడంలోనే ప్రతి ఉద్యోగి లక్ష్యం దాగి ఉంటుందన్నారు. నిరంతరం ప్రజాసేవకే అంకితమైన సబ్ ఇంజనీర్ పైసా హరీష్ బదిలీ మొగుళ్లపల్లి మండలానికి తీరని లోటని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి , లైన్ ఇన్స్పెక్టర్లు సుధాకర్,శ్రీనివాస్ నాయక్, లైన్ మెన్లు శ్రీనివాస్, అనిల్, సత్యం, జేఎల్ఎంలు రమేష్, మహిపాల్, శంకర్, సంపత్ రావు, అన్ మ్యాన్డ్ వర్కర్స్ కిరణ్, యుగంధర్, నరేష్, అంజి,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అక్షర విజేత నేలకొండపల్లి(శివాజీ )** పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన తెలంగాణ రాష్ట్ర సభ్యత సహా కన్వీనర్ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి

పాలేరు నియోజకవర్గం కుసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి సభ్యత నమోదు గురించి సమీక్ష సమావేశాలు నిర్వహించి భూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీల ను స్వయంగా కలిసి వారు చేసిన సభ్యత్వాన్ని సమీక్షించటం జరిగింది ప్రతి బూతులో 200 మంది సభ్యులతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఫార్మేట్లో పూర్తిచేసి ఈనెల 20వ తారీకు లోపులో పూర్తి చేయాలని వారు చెప్పారు.

ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చని కారణంగా తెలంగాణ ప్రజలు అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాలు కాశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో సాధించినటువంటి విజయం కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపిందని అందరు కూడా భారతీయ జనతా పార్టీ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావాలని కోరుకుంటున్నారని వారు అన్నారు ఖమ్మం జిల్లాలో ఇటీవల సంభవించిన వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఇంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా దారుణం అని ఈ జిల్లా ముగ్గురు మంత్రులు ఉతుత్త పర్యటనలు చేస్తున్నారు కానీ ప్రజలకు, రైతులకు, యువతకు, మహిళలకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు ఇవ్వటం లేదని రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఇందిరమ్మ కమిటీలు అంటూ మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు కాకుండా ఏకపక్షంగా ప్రభుత్వ పథకాలు ఇప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కేంద్రం నుంచి వచ్చే ప్రతి పథకం కుల మత పార్టీలకు రైతంగా లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతుందని దాన్ని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ రాష్ట్రం ప్రభుత్వానికి ఇక్కడ ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచనలు సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి గుండా ఉపేందర్ రెడ్డి, వేణు, నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి సూర్యపల్లి జ్ఞాన రత్నం గోవిందరావు సూరిబాబు ఖమ్మం రూరల్ ప్రధాన కార్యదర్శి లంకపల్లి సాగర్ జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి బాణ్య నాయక్ మరి కొంతమందిని భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కరీంనగర్ టు శబరిమల మహాపాదయాత్ర

**అక్షరవిజేత కరీంనగర్ :** నేడు ఉదయం 11 గంటలకు కరీంనగర్ లోని భగత్ నగర్ జడ్పీ క్వార్టర్స్ లో గల హర హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో ఉదయం మంగళంపల్లి రాజేశ్వర శర్మచే ఇరుముడి కట్టుకొని గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ టు శబరిమలకు మహా పాదయాత్రగా కాలినడకన అయ్యప్ప స్వాముల బృందం బయలుదేరుతుందని తెలిపారు గడప నాగరాజు గురుస్వామి బుధవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గడప నాగరాజు గురుస్వామి మాట్లాడుతూ ఈ పాదయాత్ర కరీంనగర్ నుండి హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ అనంతపూర్ మీదుగా కర్ణాటకలోని చిబ్బల్లాపూర్ దేవనల్లి తమిళనాడులోని ఉర్సూర్ సేలం కేరళలోని కుమిలి వెండి పెరియా పులి మేడ నుండి అయ్యప్ప స్వామి సన్నిధానంకు చేరుకొని నవంబర్ 29వ తేదీన శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం జరుగుతుంది ఈ యాత్రలో సుమారు 100 మంది అయ్యప్ప స్వామి భక్తులు వెళుతున్నారు ఈ యాత్ర 1400 కిలోమీటర్లు రోజు ఉదయం 22 కిలోమీటర్లు సాయంత్రం 8 కిలోమీటర్లు మొత్తం రోజుకు 30 కిలోమీటర్ల చొప్పున 45 రోజులపాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని గడప నాగరాజు గురుస్వామి తెలిపారు



ఈ కార్యక్రమంలో గడప నాగరాజు గురుస్వామి డి సంపత్ గురు స్వామి బండారి శ్రావణ గురుస్వామి శ్రీహరి యాదవ్ గురుస్వామి కర్ణాల రాము గురుస్వామి గంగుల సురేష్ గురుస్వామి వేములవాడకు చెందిన హరీష్ గురు స్వామి గురువయ్య గురుస్వామి ఐలేని వేణుగోపాలరావు శ్రీనివాస్ గురు స్వామి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మార్చండి మంత్రి సీతక్క గారికి డివైఎఫ్ఐ గా వినతిపత్రం



**అక్షర విజేత జైనూర్** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో విద్యా ,వైద్యం,రంగాలలో అనేక సమస్యలు ఉన్నాయి, వాటిని పరిష్కరించాలని గతం నుంచి జిల్లా కలెక్టర్ గారికి అనేక సందర్భంలో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వాటిని పరిష్కరించకుండా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనీ జిల్లా కలెక్టర్ ను మార్చాలని ఈరోజు జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల కార్యక్రమాల కొరకు వచ్చిన గిరిజన శాఖ మంత్రి సీతక్క గారికి "భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ" కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ గా విద్య ,వైద్యం రంగా సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ని తక్షణమే మార్చండి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా "డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్" మాట్లాడుతూ జిల్లాలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది, అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, కేజీబీవీ, మోడల్ కళాశాల నందు ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానం ప్రహరీ గోడలు నిర్మించాలి, అదేవిధంగా మోడల్ డిగ్రీ కళాశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కళాశాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదు, మైదానం ప్రహరీ గోడ మరియు త్రాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, అదేవిధంగా పోస్ట్ మెట్రిక్ బాలికల, బాలుర హాస్టల్ కి సొంత భవనం లేక అద్దె భవనంలోని ఉంటున్నారు,వారికి సొంతభవనం కొరకు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని ఆసిఫాబాద్ పోస్ట్ మెట్రిక్ బాలికల హాస్టల్ భవనము పూర్తి దశలో ఉన్నప్పటికీ నిధులు లేవు అనే పేరుతో దానిని అక్కడికే పనులు ఆపివేశారు, వెంటనే దానిని ప్రారంభించాలని, అదేవిధంగా గిరిజన బాలికల డిగ్రీ కళాశాలకు సొంత భవనం కొరకు స్థలం కేటాయించి భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని అదేవిధంగా డైట్ కళాశాల భవనము ప్రారంభమైనప్పటికీ దాని అడ్మిషన్లు తీసుకోవడం లేదు, అదేవిధంగా ఆ డైట్ కళాశాల కు ప్రహరీ గోడ రోడ్ సౌకర్యం కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలకు సొంత భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని భవనాలని పూర్తి చేయాలని మదర్ థెరిస్సా డాక్టర్ రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి జీవితాన్ని నాశనం చేస్తున్నారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వైద్యము జిల్లాలో చాలా అరకొరగా అందుతుంది, పేరుకే పెద్ద ఆసుపత్రి జిల్లా కేంద్రంలో ఉన్నప్పటికీ రిఫర్ ఆస్పత్రిగా మారింది, అందులో సౌకర్యాలు లేవు సారి పడ డాక్టర్లు లేరు మందులు లేవు కనీసం విద్యుత్ సౌకర్యం కూడా సరిగ్గా లేదు డయాలసిస్ సెంటరు లో సౌకర్యాలు లేక ఆ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, డాక్టర్లని పూర్తిస్థాయిలో నియమించాలని మందులు అందే విధంగా చోర్వ చూపాలని ఈ సమస్యలపై గతంలో ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గారికి డివైఎఫ్ఐ గా పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదు వాటిని కనీసం పర్యవేక్షణ కూడా చేయడం లేదని విద్యా, వైద్యం రంగంపై చాలా నిర్లక్ష్యం వైఖరి ఉందని వెంటనే జిల్లా కలెక్టర్ గారిని మార్చాలని మంత్రి సీతక్క గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,

# పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

**-అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు. - పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు. - పోలీసు ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొనాలి.**

**- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు. - ఉత్సాహవంతులైన వారికి పోలీస్ ప్రతిభ తెలిపే లఘు చిత్రాలు, ఫోటోలపై పోటీ.**

**-సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ , ఎస్పి సూర్యాపేట జిల్లా.**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే జరుపుకుంటున్నాము అని జిల్లా ఎస్పి ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఈనెల 21వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. యువత, విద్యార్థులు బాగమై అమర పోలీసులకు నివాళి ఘటించాలి అన్నారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగం పై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తాం, అత్యవసర సమయంలో బాధితులకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం సేకరిస్తాము, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు, అమరు పోలిసులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలి, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తాం, పోలీసు ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు ఉంటాయని అన్నారు. సినిమా తేయేటర్స్ నందు పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుంది అని ఎస్పి పేర్కొన్నారు.

తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయి మొదటి విభాగంలో 12వ తరగతి విద్యార్థుల వరకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకంఅనే అంశంపై, రెండోవ విభాగంలో డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్రలి అనే అంశాల పై వ్యాసం రాయాలి. ఈ వ్యాస రచన పోటీలో పాల్గొనవలసినదిగా కోరుతున్నాము. రెండు విభాగాల్లో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు బహుమతి ప్రదానం చేస్తాము మరియు ఆ వ్యాసాలను సంబంధిత జిల్లా పోలీసు అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయటం జరుగుతుంది. జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుంది అన్నారు.

లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు

పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తక్కువ విడిది గల షార్ట్ ఫిల్మ్స్, రీసెంట్ ఫోటోలు, ఆర్టికల్ లపై కాంపిటీషన్ నిర్వహిస్తున్నాము. ఆసక్తి గల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫొటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజల సంబంధాల అధికారికి ఈ నెల 27వ తేదీలోగా అందించాలి. వివరాలకు 7013923377 ను సంప్రదించవచ్చు.

పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయి అన్నారు.

# మహనీయుడు జ్యోతిబాపూలే కు ఘనంగా పుష్పాభిషేకం

**-బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



అక్షర విజేత నర్సంపేట/ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన ప్రక్రియను ప్రారంభించాలని జీవో నెంబర్ 18ని విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రోజున నర్సంపేట పట్టణంలో నీ జ్యోతిబాపూలే ప్రాంగణము వద్ద వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పూలతో పుష్పాభిషేకం చేశారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మేము అధికారంలోకి వస్తే సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని హామీ ఇవ్వడంతో తెలంగాణలో బీసీలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. దానికి అనుగుణంగానే జీవో నెంబర్ 26 ను తీసుకొచ్చి సమగ్ర కులగనన చేపట్టడానికి 150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసి తొమ్మిది నెలలు గడుస్తున్న కులగణన పట్ల ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ మిలియన్ మార్చ్ కు పిలుపునిచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో రాష్ట్ర ప్రభుత్వం పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో చర్చలు జరిపించి అతి త్వరలో సమగ్ర కులగణన చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి కుల గణనకు అనుగుణంగా జీవో నెంబర్ 18 ని విడుదల చేస్తూ కమిటీని ఏర్పాటు చేయడంతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట పట్టణంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూలు పూలమాలు వేసి ఘనంగా పుష్పాభిషేకం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నందగిరి రజనీకాంత్, గాదెగొని బిక్షపతి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, గట్టు ఆనంద్ కుమార్, పట్టణ కార్యదర్శి ఒడపల్లి రమేష్, మండల నాయకులు కందికొండ కుమార్, షేర్ల శ్రీనివాస్, బండి కొమురయ్య, గంద్రాతి శ్రీనివాస్, సామల సత్యం, దీకొండ హేమసుందర్, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులకై ఉద్యమిద్దాం

**-అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు దాడులను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని... మహిళల ను ఐక్యం చేసి మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయం పైన 2వ ఐద్వా మండల మహాసభ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యురాలు పొడగంటి ఎల్లమ్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంగం మండల అధ్యక్షురాలు బోర మణమ్మ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో గాడిపెల్లి ప్రమీల మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను నియంత్రించడంలో విఫలం కావడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాచారాలు చేసిన వారిని కాపాడుతూ సన్మానాలు చేయడం విడ్డూరమని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన కొన్ని ప్రత్యేక చట్టాలు క్రింది స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500 రూపాయల నగదు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెంచి ఇవ్వడంతోపాటు తులం బంగారం అందజేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేసి మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అక్టోబర్ 21, 22, 23 వ తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా బోర మణెమ్మ, కార్యదర్శి బొల్లం మమత, ఉపాధ్యక్షురాలు, పెరుమాండ్ల సరోజన, సహాయ కార్యదర్శి పొడగంటి ఎల్లమ్మ, కోశాధికారి యనమాల శైలజ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ప్రకటించారు. ఈ మహాసభలో సంఘం సభ్యులు దొమ్మాటి యాకమ్మ, తిమ్మిడి రమ, రమాదేవి, గుద్దేటి స్వరూప, ధరావత్ సునీత, డొనుక ఏకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో శత రుద్ర పూజ యాగాలు.ఈ నెల 18,19,న...





అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: మెదక్ జిల్లా పెద్దశంకరపేట మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18 19న తొగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి ఆధ్వర్యంలో శత రుద్ర పూజా కార్యక్రమాలు యాగాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బాప్ సెట్ తెలిపారు.. ఈ శత రుద్ర పూజ కార్యక్రమంలో సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లా ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు.. కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ ద్వారా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బాపు సేటు , రాజశేఖర్ రెడ్డి.గాండ్ల సంగమేశ్వర్ సీతారాం రావు దేశ్ పాండే. సతీష్ గౌడ్
శంకరయ్య. పూజారి సంగప్ప లు పాల్గొన్నారు

# మోమిన్ పెట్ మండల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరోత్తం రెడ్డి

**-కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి**



అక్షర విజేత మోమిన్ మోమిన్ పేట్ మండల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరోత్తం రెడ్డి సోదరుని కుమారుడు సంతోష్ రెడ్డి హఠాత్ మరణానికి గురైన నేపథ్యంలో వారి కుటుంబాన్ని విమర్శించిన శాసనమండలి చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహేందర్ రెడ్డి సంతోష్ రెడ్డి ఆత్మకు భగవంతుడు శాంతిని కలిగించాలని ఆకాంక్షించారు సంతోష్ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల చేతులు మోసపోవద్దని రైతులు పండించిన ప్రతి గింజలు కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తగిన సదుపాయాలు కల్పించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, దానం పల్లి నారా గౌడ్, మాజీ సి డి సి డైరెక్టర్ కుంట్ల సంగయ్య.రాజేష్ దేశ్పాండే.కుంట్ల రాములు .విగ్ర0 సుభాష్ గౌడ్ .సంగమేశ్వర్ సేటు ఐకెపి సిబ్బంది గోపాల్. తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాంకు భీమాతో కుటుంబానికి ధీమా- జిల్లా మేనేజర్ కళ్యాణ్



**అక్షర విజేత కడెం :** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా వినియోగదారులకు అందుబాటులో వివిధ రకాల సేవలను అందిస్తున్నట్లు నిర్మల్ జిల్లా మేనేజర్ సి కళ్యాణ్ అన్నారు.

బుధవారం కడెం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సువిధ కేంద్రాన్ని సందర్శించారు.

ఈ కేంద్రాలలో 755 కడితే 15 లక్షలు,
520 కడితే 10 లక్షలు,
2850/- రూపాయలు గ్యాగ్ పాలసి తీసుకుంటే 50 లక్షల భీమా లభిస్తుందని చెప్పారు.

ఆధార్ సీడింగ్, ఏఈపిఎస్ ద్వారా అన్ని బ్యాంకుల ఖాతా డబ్బులు కూడా విత్డ్రా చేసుకునే అవకాశం ఉందన్నారు.

ప్రతి వ్యక్తి ఖాతా తీసుకొని భీమా చేయించుకోవాలని కోరారు.

తక్కువ పేమెంట్ తో పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా భీమా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.
డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్, జనరల్ ఇన్సూరెన్స్, అకౌంట్ ఓపెనింగ్ లైఫ్ ఇన్సూరెన్స్, తదితర సదుపాయాలు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు లేదా ఆమోధిత కేంద్రాలలో కల్పిస్తునట్లు వివరించారు.

ఆయనతో పాటు అల్లి పవన్, బీపీఎం శ్రీనివాస్,రాజేందర్ హాపావత్ తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్ట్ బేసిక్ వైద్యులకు ఆహ్వానం

**రంగారెడ్డి, అక్షర విజేత:** రంగారెడ్డి జిల్లాలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ లో కాంట్రాక్ట్ బేసిక్ పై వైద్య సేవలు అందించడానికి అర్హులైన వైద్యులు ఈ నెల 19 నాడు కొండాపూర్ లోని జిల్లా హాస్పిటల్ లో జరిగే ఇంటర్వ్యూ కు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ల తో స్వయంగా హాజరు కావాలని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ సూపరిండెంట్ పి. చంద్రశేఖర్, కొండాపూర్ హాస్పిటల్ సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ లలో 20 పోస్టులు కాలిగా ఉన్నాయని, అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కింద పని చేయాల్సి ఉంటుందని నెలకు లక్ష రూపాయల వేతనం చెలించనున్నట్లు, ఆసక్తి గల వైద్యులు నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలని వారు కోరారు.

## గురుకులాల అద్దె చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం

**-గృహ యజమానులపై కేసుల నమోదు దుర్మార్గం . ఏఐఎస్ఎఫ్**



**అక్షర విజేత ప్రతినిధి,** రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల యాజమాన్యాలకు కిరాయి చెల్లింపులో గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి నేడు పాఠశాలలకు తాళం వేసిన గృహ యజమానులపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ అన్నారు, బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గురుకుల పాఠశాల గృహ యజమానులకు సంవత్సర కాలంగా బకాయి పడ్డ లక్షలాది రూపాయల కిరాయి డబ్బులను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి ఆ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు భవన యజమానులపై తాళం వేశారన్న సాకుతో కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని వారన్నారు, అటు ప్రభుత్వానికి ఇటు గృహ యజమానులకు మధ్య దసరా సెలవులు ముగించుకొని పాఠశాలకు తిరిగి వచ్చిన వేలాది మంది విద్యార్థులు గేటుకు తాళం వేసి ఉన్న పాఠశాలలను చూసి ఆరు బయట గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అదేవిధంగా అద్దె భవనాలకు గృహ యజమానులు వేసిన తాళాలతో అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సైతం పరిస్థితి అర్థం కాక పాఠశాల విద్యార్థులకు సమాధానం చెప్పలేక చెట్ల కింద ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోజంతా నిరీక్షించాల్సిన పరిస్థితికి ప్రభుత్వమే కారణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు, బకాయి పడ్డ అద్దెని చెల్లించడంలో ప్రభుత్వం సంవత్సర కాలంగా నిర్లక్ష్యం చేసి నేడు ఇది మా ప్రభుత్వ తప్పిదం కాదని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే బకాయిలు విడుదల చేయలేదని సమస్యను ప్రతిపక్షం పై నెడుతూ గృహ యజమానులపై కేసును నమోదు చేసి చేతుల దులుపుకోవాలని చూస్తుందని ఇది సరైనది కాదని వారన్నారు, ఇప్పటికన్నా బకాయి పడిన అద్దె భవనాల పూర్తి కిరాయి డబ్బులను యజమానులకు చెల్లించి తక్షణమే పాఠశాలల పునః ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు యశ్వంత్, ముస్తఫా, చందు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జన సేవా సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** సమగ్ర కుల గణన వెంటనే చేయాలని జన సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం, జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్ లో శ్రీనిధి జూనియర్ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వూర రామూర్తి పాల్గొని మాట్లాడారు. సమగ్ర కుల గణన వెంటనే చేయాలని, బీసీ కమిషన్ వెంటనే విధివిధానాలు మీడియా ద్వారా విడుదల చేయాలని అన్నారు. బహుజనుల సమస్యలు రోజు రోజు అధికమైపోతున్నాయి ఇవి తగ్గాలంటే గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే బందు చేయించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా స్సీ , ఎస్ టి , బీసీ , ఓసి లలో ఉన్న పేదలకు అన్యాయం జరుగుతుంది, ఈ అన్యాయం జరగకుండా ఉండాలంటే ఈ డబ్ల్యూ ఎస్ ను రద్దు చేయాలని అన్నారు. సమగ్ర కుల గణన జరిగిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ సమగ్ర కుల గణన న్యాయబద్ధంగా జరగాలి, త్వరగా జరగాలి అన్నారు. లిబహుజనులు చైతన్యవంతులు, రానున్న రోజుల్లో మనమే రాజ్యాలను పరిపాలించేది ఉంటది కనుక రాజ్య విద్యలు నేర్చుకోవాలని బహుజనులకు పిలుపునిచ్చారు. త్వరలో సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి బహుజన మహా సభను లక్ష మందితో ఏర్పాటు చేయబోతున్నామని, ఈ జరగబోయే సభకు బహుజనులు తండోపతండాలుగా కదిలి వచ్చి విజయవంతం చేసి మన చైతన్యాన్ని, మన మేదస్సును ఈ అగ్రవర్ణాలకు తెలియజేయాలని ఈ సందర్భంగా వార తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ధరావత్ నాగేందర్ నాయక్ లంబాడ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమకారులు గుండాల సందీప్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వీరన్న యాదవ్, రవస్ప జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్,నసుయ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పచ్చిపాల ఎల్లేష్, %Bc% విద్యార్థి సంఘం పెన్ పహాడ్ మండల అధ్యక్షులు దుబాని మల్లేష్, నాగరాజ్, సాయి, మహేష్, గోవర్ధన్, రాజు, వీరబాబు, నాగు, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక గా డీఏ పెంపు

**హైదరాబాద్, అక్షర విజేత** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పనుంది, డియర్ నెస్ అలవెన్స్,మూడు శాతం పెంపునకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపినట్లు తెలుస్తుంది, కాగా కేంద్రం దీపావళి పండుగ కానుక ఇచ్చేందుకు సిద్ధమవు తోందని సమాచారం.

దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది, ఈమేరకు త్వరలోనే ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.
ఇప్పటికే ఇందుకు సంబంధించి అంశాలపై కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు సైతం వస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపునకు సంబంధిం చి చర్చించారని, క్యాబినెట్ ఇందుకు



ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.

ఈరోజు సాయంత్రం లోగా ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుం టున్న ఈ నిర్ణయంతో లక్షల మందికి పైగా ఉద్యోగులకు పెన్షన్ దారులకు లబ్ధి చేకూరనుంది.

## బిల్డింగ్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతి



**-పొట్టకూటి కోసం వచ్చి.. భర్తను కోల్పోయి**
**అనాధగా మారిన భార్య.. పిల్లలు**
**-వికారాబాద్ జిల్లా ఎన్నేపల్లి లో జరిగిన సంఘటన**
**-బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలంటున్న తమ్ముడు మల్లేష్.**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** పొట్ట కూటికోసం కోటి విద్యలు అన్నట్లు బ్రతుకుదెరువు కోసం వికారాబాద్ కు వచ్చి బిల్డింగ్ పై పని చేస్తుండగా ప్రమాద వశాత్తూ బిల్డింగ్ పైనుంచి వ్యక్తి కిందపడి మరణించిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లి లో చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. పటాన్చెరువు ప్రాంతానికి చెందిన వడ్డే అశోక్ (32) గత ఐదు సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువు కోసం వికారాబాద్ కు రావడం జరిగిందని తెలిపారు. రోజువారి కూలిగా ఎక్కడ పని దొరికితే అక్కడికి వెళ్లడం జరుగుతుందన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఏన్నేపల్లిలో ఓ బిల్డింగ్ లో పనిచేస్తుండగా ప్రమాదం జరిగి బిల్డింగ్ పైనుంచి కింద పడి చనిపోవడం జరిగిందన్నారు. బిల్డింగు ఇరువైపులా చుట్టూ ప్రమాదం జరగకుండా కంచె వేయవలసి ఉన్న బిల్డింగ్ యజమాని ఆ కంచ వేయకపోవడం వల్ల ఈ ప్రమాదం ఏర్పడిందని స్థానికులు తెలిపారు. బిల్డింగ్ యజమాని వల్ల ఒక నిండు ప్రాణం బలి అవ్వడమే కాకుండా ఆ కుటుంబం రోడ్డున పడ్డది అన్నారు. బ్రతుకు తెరువు కోసం వచ్చిన ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అశోక్ చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో అతని భార్య పిల్లలు రోదిస్తున్నారని తెలిపారు. చనిపోయిన వ్యక్తికి ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు చిన్న వయసులో ఉన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని వారి కుటుంబ పోషణ గడవాలంటేనే చాలా ఇబ్బందికరంగా ఉన్న ఈ పరిస్థితుల్లో బాధితుని భార్యకు తీరని లోటు ఏర్పడిందన్నారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కుటుంబ పోషణ కోసం సహాయం చేయాలని కోరారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్



**అక్షర విజేత అలంపూర్** జోగులాంబ గద్వాల జిల్లా గ్రంధాలయ సంస్థ నూతన చైర్మన్ గా నీలి శ్రీనివాసులు ఈ నెల 18వ తారీఖున పదవి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మంత్రుల బృందానికి స్వాగతం పలికెందుకు, దానితో పాటుగా సభా స్థలి ఏర్పాట్లపై నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న నీలి శ్రీనివాసులతో కలిసి స్థానిక పోలీస్ అధికారులతో ఎఐ సిసి కార్యదర్శి చత్తీష్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ భద్రత ఏర్పాట్లపై పోలీసు అధికారులతో చర్చించారు. కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, షేక్షావల్లి ఆచారి,తనగల సీతారాంరెడ్డి. జోగుల రవి, లక్ష్మీనారాయణ రెడ్డి, మద్దిలేటి తదితరులు ఏర్పాట్లు పరిశీలించిన వారిలో ఉన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ



**అక్షర విజేత మరిపెడ:-** డీఎస్ సీ 2024 ద్వారా నియమితులై మరిపెడ మండలానికి విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ఘనంగా స్వాగతం పలికినట్లు పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా మరిపెడ మండలానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 19 మంది,స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు 07 మంది నియమితులు కావడం జరిగిందని వారికి మరిపెడ మండల శాఖ పక్షాన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి వారికి కావాల్సిన జాయినింగ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి వారికి పిఆర్టీయూ సభ్యత్వాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ బాధ్యులు దోమల లింగయ్య,అబ్బూరి.సునీల్,గండి.కరుణాకర్,గుర్రం.వెంకన్న, గుగులోత్.వెంకన్న, గుండ్ల.వెంకన్న,వెంకటయ్య,మంగీలాల్, గుగులోత్ రవి,హరి,కేదారి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేళ్ల గడ్డ తండాలో చిరుత దాడిలో ఎద్దు మృతి చెందిన ఘటన

**-యాలల మండలం పరిసర ప్రాంతాల ప్రజలు**

**-అప్రమత్తంగా ఉండాలి అదవి శాఖ అధికారులు ఆదేశం**





**అక్షరా విజేత, తాండూరు** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలల మండలం పరిధిలో రేళ్ళగడ్డ తండాలో మంగళవారం చిరుత పులి ఎద్దు పై దాడి చేసిన ఘటన ఈ విషయం తెలుసుకున్న అడవి శాఖ అధికారులు, యాలాల మండలం పోలీసులు బుధవారం ఘటన స్థలానికి చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. రేళ్ళగడ్డ తండాలో చత్యనాయక్ అనే రైతు పావులను బావుల దగ్గర పశు వులను. గొర్రెలు. మేకలు. పొలంలో కాకుండా ఇంటి దగ్గరే కట్టించుకోవాలని ఉన్న జంతువు పాద ముద్రలను పరిశీలించి చిరుత పులిగా గుర్తించారు. ఎద్దు పై చిరుత దాడి చేయడంతో మృతి చెందిందని తెలిపారు.
అడవి శాఖ అధికారులు రేళ్ళగడ్డ తాండా రైతులకు మూగజీవుల ను పొలాల వద్ద కట్టి వదిలేయవద్దని తెలిపారు.
యాలల మండలంలో డీఎఫ్ఓ ఆదేశాలు జారీ చేశారు.పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడవి శాఖ అధికారులు తెలిపారు.

# పేకాట స్థావరం పై స్పెషల్ బ్రాంచ్ , గద్వాల్ రూరల్ పోలీసుల దాడి

**-2,00790/- రూపాయాల నగదు, 6 బైక్ లు స్వాధీనం -12 మంది అరెస్ట్, పరారీలో ఒకరు**

**అక్షరవిజేత జోగులాంబ గద్వాల** గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జమ్మిచేడు జమ్ములమ్మ దగ్గర గల ఎస్ వి ఆర్ లాడ్జి లో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు గద్వాల్ రూరల్ పోలీసులకు నమ్మదగిన సమచారం రాగ జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆద్వర్యంలో సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది సంయుక్తంగా పేకాట స్థావరం పై దాడి నిర్వహించి 12 మంది నీ అరెస్టు చెయ్యగా ఒకరు పరారీలో ఉన్నారని, వారి నుండి 2,00790 రూపాయాల నగదు, 6 బైక్ లు,13 మొబైల్స్ పోన్ లు స్వాధీనం చేసుకొన్నారు. ఈ దాడిలో దండు రాజు - వేముల, గొల్ల గోవిందు - వేముల,నంబి గోపీనాథ్ - బిరెల్లి, బాగి రెడ్డి గోపాల్ రెడ్డి - ధర్మవరం, గొల్ల సురేష్ - నారాయణపురం మనో పాడ్ ఉప్పరి నగరాజు - పెద్దపల్లి, మల్దకల్, గౌని యుగంధర్ రెడ్డి - బీరెల్లి,నరేశ్ రెడ్డి -నారాయణపురం, మనో పాడ్,బలిజ రాజశేఖర్ - తుమ్మల చేర్వు గట్టు,బోయ ఈశ్వర్ - పూడూరు,గొల్ల వెంకటేష్ పెద్దదిన్నె, ఇటిక్యాల, కౌకుంట్ల చంద్ర మోహన్, రాజ వీధి, గద్వాల్,మోహన్ తదితరులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# వరిధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలం హిందూపూర్ గ్రామం ఐకెపి వరి కొనుగోలు సెంటర్ ను, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అద్వరంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వానకాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం వరి ధాన్యానికి ప్రోత్సాహంగా 500 రూపాయలు బోనాసో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున రైతులు సద్వినియోగం పరుచుకోవాలని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్ట పోకూడదని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలకు కామన్ గ్రేడ్ 2300/- రూపాయలు కోనుగోలు చేస్తుందని రైతులు శుభ్రం చేసి పోల్లు , తేమ లేకుండా 17% లోపు ఉండేలా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ వాకటి శ్రీహరి, డిఎస్ఓ సుదర్శన్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, అడిషనల్ డి ఆర్ డి ఓ అంజయ్య, డిపిఎం జయన్న, తాసిల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఇన్చార్జ్ ఏపిఎం బసవరాజ్, మండల సమైక్య అధ్యక్షురాలు మారెమ్మ,కార్యదర్శి దేవేంద్రమ్మ, వివో ఏ మహేందర్ మరియు శంకరమ్మ, రైతులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# మాధవరం ఊర చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ



**అక్షర విజేత ప్రతినిధి మునగాల** ఈరోజు మాధవరం గ్రామ ఊర చెరువులో జిల్లా మత్సశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్ల పంపిణీ చేయనైనది రాష్ట్ర ప్రభుత్వము మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్య సంపద పెంపొందించుకొని గ్రామ మత్స్య సహకార సంఘాల సమైక్య కమిటీలు అభివృద్ధికి తోడ్పడే విధంగా మాధవరం చెరువులో చేప పిల్లలని వదిలి పెట్టినారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘాల సమైక్య చైర్మన్ శ్రీ భైరవైన శ్రీను ,జిల్లా అధికారి నాగుల్ నాయక్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్, పంచాయతీ కార్యదర్శి అక్షిత మరియు మాధవరం చైర్మన్ మత్స్య సహకార సంఘాల సమైక్య నాగయ్య మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మొసళ్ళ లారీ బోల్తా






**అక్షర విజేత మామడ:** బీహార్ రాష్ట్రం పాట్నాలోని సంజయ్ గాంధీ బయోలాజికల్ పార్క్ నుండి బెంగళూరులోని బానర్ఘట్స్ బయోలాజికల్ పార్కు కు ఎనిమిది మొసళ్లతో వెళ్తున్న లారీ మామడ మండల పరిధి లోని నలభై నాలుగవ నెంబర్ జాతీయ రహదారిపై మొండిగుట్ట గ్రామ చెక్ పోస్ట్ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. వాహనంలో నుండి రెండు మొసళ్ళు బయటపడ్డాయి. అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని మొసళ్లను సంరక్షించడం జరిగినది.ప్రమాదం లో ఎవరికీ ఏమీ కాలేదు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల కూడా ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com